


మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA




‘పండు పండెనో లేదో పట్టి చూచెదము.
చెరుకు తీపి అని వంటచెరకు నములుదురా?
అనుచుంటిమీ మాట అనుభవము కొద్ది
ఓటిచ్చునప్పుడే ఉండాలె బుద్ధి
ఎన్నుకొని తలబాదుకున్న ఏమగును?
తర్వాత ఏడ్చినను తప్పదనుభవము’

- కాళోజీ


గురువారం THURSDAY 30.11.2023 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 12+4+12/8 Pages: 12 +4+12/8 | సంపుటి (Volume): 13 || సంచిక (Issue): 155 || వెల (Price) రూ.6.50

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


గురువారం, సూర్యోదయం: 6-29, సూర్యాస్తమయం: 5-40. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం శరద్ రుతువు కార్తిక మాసం కృష్ణ పక్షం తిథి: తదియ పగలు 2-25 వరకు. నక్షత్రం: ఆరుద్ర పగలు 3-01 వరకు. వర్జ్యం: రాత్రి 3-51 నుంచి తెల్లవారుజామున 5-34 వరకు. రాహుకాలం: పగలు 1-28 నుంచి పగలు 2-51 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-13 నుంచి ఉదయం 10-57 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 2-40 నుంచి పగలు 3-25 వరకు. అమృతకాలం: లేదు. సంకష్టహర చతుర్థి చంద్రోదయం రాత్రి 8-19.

# తెలంగాణ తీర్పు నేడే

## ఉదయం 7 నుంచే రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్

- పోలింగ్ నిర్వహణకు యంత్రాంగం సర్వం సిద్ధం
- 119 నియోజకవర్గాల్లో 2,290 మంది అభ్యర్థులు
- 3.26 కోట్ల ఓటర్లు.. 35,655 పోలింగ్ కేంద్రాలు
- సాయంత్రం 5 వరకు ఓటింగ్.. 13 చోట్ల గంటముందే
- 2.5 లక్షలమంది సిబ్బంది.. లక్షమంది పోలీసులు
- సెలవు ఓటేసేందుకే.. మరువొద్దు: సీఈవో వికాస్‌రాజ్
- చింతమడకలో ఓటేయనున్న ముఖ్యమంత్రి కేసీఆర్
- ఓటు వేసేందుకు స్వగ్రామాలకు తరలిన ప్రజలు
- సాయంత్రం 6 తర్వాత వివిధ సంస్థల ఎగ్జిట్‌పోల్స్

హైదరాబాద్, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ): తెలంగాణ ఏర్పడ్డాక జరుగనున్న మూడో అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. గురువారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కానున్నది. 13 నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో సాయంత్రం 4 గంటలకు పోలింగ్ ముగియనుండగా, మిగిలిన 106 నియోజకవర్గాల్లో సాయంత్రం 5 గంటల వరకు ఓటింగ్‌కు అవకాశం కల్పిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా 3.26 కోట్ల మంది ఓటు హక్కు వినియోగించుకోవడానికి అర్హులు. వీరి కోసం 35,655 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు 5వ పేజీలో

| | |
|---|---|
| రాష్ట్రంలో ఓటర్లు | 3,26,18,205 |
| రాష్ట్రంలో నియోజకవర్గాలు | 119 |
| రాష్ట్రంలో పోలింగ్ కేంద్రాలు | 35,655 |
| ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు | 2.50 లక్షలు |
| విధుల్లో ఉన్న పోలీసులు, భద్రతా బలగాలు లక్ష మంది | |

ఓటర్ కార్డు లేకుంటే వీటిలో ఏదైనా ఒకటి వెంట తెచ్చుకోవాలి

- ఆధార్ కార్డు
- పాన్ కార్డు
- బ్యాంకు పాస్ బుక్
- ఉపాధిహామీ జాబ్ కార్డు
- డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్టు
- ప్రభుత్వ ఉద్యోగి గుర్తింపు కార్డు
- హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు
- యూనిక్ డిసెబిలిటీ కార్డు
- ఫొటో పెన్షన్ డాక్యుమెంట్
- నేషనల్ పాపులేషన్ రిజిస్ట్రార్ జారీ చేసిన కార్డు





**ఎల్లలుదాటి ఓటు కోసం** ఎన్నికల కోసం ఎక్కడెక్కడినుంచో తెలంగాణ బిడ్డలు పల్లెలకు చేరుకుంటున్నారు. గురువారం నాటి ఓటింగ్‌లో పాల్గొనడానికి మహబూబ్‌నగర్ చేరుకున్న ఎన్ఐఆర్‌లు ఉమాకాంత్‌రావు (డల్లాస్-అమెరికా), రాకేశ్ తిమ్మాపూర్ (బ్రిస్బేన్-ఆస్ట్రేలియా), భరత్‌కుమార్‌రెడ్డి (ఒంటారియో-కెనడా) బుధవారం తాము చదివిన స్కూలును చూసేందుకు వెళ్లిన దృశ్యం

## కాంగ్రెస్ కుట్రల వ్యూహం

- బీఆర్‌ఎస్ ముఖ్యులపై డీప్‌ఫేక్ వీడియోలతో తప్పుదోవ పట్టించే యత్నం
- ఫేక్ సర్వే రిపోర్టులు, ఆడియోలతో గందరగోళ పరిచే ప్రయత్నం
- టీవీ9 సర్వే పేరిట బీఆర్‌ఎస్‌పై దుష్ప్రచారం.. అప్రమత్తమైన బీఆర్‌ఎస్
- ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసేందుకు పార్టీ నాయకులు సమాయత్తం

ఓటర్లు అలర్ట్‌గా ఉండాలి.. వదంతులను నమ్మొద్దు: బీఆర్‌ఎస్ 2

## ఓటేసే ముందు ఒక్క నిమిషం!

ఇంటినుంచి బయల్దేరినప్పుడు
పరిసరాలను పరికించు
దారిపొడవునా పక్కారోడ్డు
నీ పాదాలను ముద్దాడుతున్నది
ఆ అభివృద్ధిని ఆనందించు

పచ్చని వస్త్రాన్ని కప్పుకుని నేల,
పంటలతో కళకళలాడుతున్న చేను
నీకు నమస్కరిస్తున్నాయి.
ఆ అందాన్ని అస్వాదించు

ఒకనాడు ఎండినవాగులు
నిండునీటితో పరుగులు తీస్తూ
నీ పాదాలు కడుగుతున్నాయి
ఆ అద్భుతాన్ని అనుభవించు

ఇంటికాడ, పొలంకాడ
ఎక్కడ చూసినా
రెప్పవేయని కరెంటు
నిరంతరం కండ్లముందే ఉన్నది
ఆ వైభవాన్ని అవలోకించు

బాగైన చెరువు, బాయికాడి కరెంటు,
బాదరబందీలేని బతుకుబండి
మారిన బడి, గుడి, దవాఖాన
బీమా, పింఛన్, రేషన్
సొంతింటి సంతోషం డబుల్
తాకులాటల్లేవు, తండ్లాటల్లేవు
పల్లె పచ్చగా ఉన్నది
ఊరు ప్రశాంతంగా ఉన్నది

అభివృద్ధి కాగితాల్లో లేదు
కండ్లముందే ఉన్నది
మారిన పల్లెకు మనమే సాక్ష్యం
ఇంతకుమించిన
మార్పు ఏమున్నది?

ఆ సౌలత్‌లన్నీ మనం తెచ్చుకున్నవే
ఆ సంక్షేమం మనం గెలిపించుకున్నదే

ఒక్కసారి ఆలోచించు
సుపరిపాలన కావాల్నా?
సుపారి పాలన కావాల్నా?
సంక్షేమ పాలన కావాల్నా?
సఫరయ్యే పాలన కావాల్నా?

**ఓటరన్నా.. నువ్వు ఓడిపోవద్దు**

**తెలంగాణను ఓడనివ్వొద్దు**



## ఐటీలో హైదరాబాద్‌షా

### పదేండ్లలో బెంగళూరును మించిపోయిన భాగ్యనగరం!

### తెలంగాణ ఐటీ గణనీయ వృద్ధి: మోహన్‌దాస్ పాయ్

- సిలికాన్ వ్యాలీ కిరీటం ఇక హైదరాబాద్‌కే!
- కర్ణాటక ప్రభుత్వాల పదేండ్ల నిర్లక్ష్యం కారణంగా వెనుకబడిన బెంగళూరు 8
- ప్రముఖ ఐటీ నిపుణుడు పాయ్ వ్యాఖ్యలు

*ఐటీ రంగ అభివృద్ధిలో హైదరాబాగ్ నగరం బెంగళూరును మించిపోనున్నది. గత పదేండ్లుగా కర్ణాటక ప్రభుత్వాలు చూపిన నిర్లక్ష్యం ఫలితమిది. అదే సమయంలో హైదరాబాద్‌లో ఐటీ గణనీయమైన వృద్ధిని సాధించింది.* - పాయ్

## కామారెడ్డిలో కట్టల గుట్టలు

### రూ.57 లక్షలతో పట్టుబడ్డ రేవంత్‌రెడ్డి అనుచరుడు



కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టీ) మండల కేంద్రంలో ఆటోలో నూనె కార్టన్ల మధ్య తరలిస్తూ పట్టుబడిన 56.48లక్షల నగదును స్వాధీనం చేసుకున్న ఫ్లయింగ్ స్క్వాడ్

- గూడెం శ్రీనివాస్‌రెడ్డి వద్ద భారీగా నగదు స్వాధీనం
- భారీ ఉల్లంఘనలు బట్టబయలు
- వంటిమామిడి చెక్‌పోస్టు వద్ద కోటికిపైగా డబ్బుల పట్టివేత
- సిర్పూర్(టీ)లో 56.4 లక్షలు
- పెద్దపల్లి జిల్లాలో 31.5 లక్షలు
- హాలియాలో 4.95 లక్షలు సీజ్

**ముగ్గురు పోలీసుల సస్పెన్షన్**

- డీసీపీ, ఏసీపీ, సీఐలపై వేటు
- అచ్చంపేట ప్రచారంలో పాల్గొన్న ఇద్దరు టీచర్ల తొలగింపు 5



## తెలంగాణకు రెయిన్ అలర్ట్ 6

- బంగాళాఖాతంలో ‘మిచౌంగ్’ తుఫాను ప్రభావం
- చెన్నైలో కుండపోత వర్షం

## బంగారం ధర ధగలు 9

- ఆల్‌టైమ్ గరిష్ఠానికి పసిడి
- 63,380కి చేరిన తులం రేటు





